ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రికలో పనిచేయడానికి
ఆసక్తి కలవారికి ఆహ్వానము.
వివరాలకు సంప్రదించండి : 7780470374
మహబూబాబాద్ జిల్లాలో ఖాళీలు :
కొత్తగూడ, గార్ల / కురవి, దంతాలపల్లి, పెద్దవంగర
గంగారం, బయ్యారం, చిన్నగూడూరు, నెల్లికుదురు
కేసముద్రం, మరిపెడ, నర్సింహులపేట, ఇనుగుర్తి

TELTEL/2022/83842
PRABHATA GAMANAM
ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక
బుధవారం 11, మార్చి 2026 | వరంగల్ | సంపుటి :04 | సంచిక :178 | పేజీలు :4 | వెల. 3/-

# నేడే స్పీకర్ తీర్పు

## దానం, కడియంల భవితవ్యంపై వీడనున్న ఉత్కంఠ!





బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఎమ్మెల్యేల రాజకీయ భవిష్యత్తు నేడు క్లైమాక్స్ కు చేరింది. సుప్రీంకోర్టు డెడ్ లైన్ ముగుస్తున్న తరుణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ వెలువరించబోయే నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనానికి దారితీయనుంది. ఫిరాయింపు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిల అనర్హత పిటిషన్లపై ఉదయం 10 గంటలకు స్పీకర్ తుది తీర్పు వెలువరించనున్నారు.

2

# నేడు కొత్త గవర్నర్ ప్రమాణ స్వీకారం

## హాజరు కానున్న హైకోర్టు సీజే, సీఎం, మంత్రులు

తెలంగాణ కొత్త గవర్నర్ గా నియమితులైన శివ ప్రతాప్ శుక్లాకు మంగళవారం శంషాబాద్ విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వెళ్లి ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. శివ ప్రతాప్ శుక్లా బుధవారం తెలంగాణ గవర్నర్ గా లోక్ భవన్ లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.



2



## మల్టీపర్పస్ వర్కర్ల

# వేతన వెతలు..!

వివరాలు 2వ పేజీలో..

- డిసెంబర్ నుంచి నిలిచిన శాలరీలు
- జీతాలు అందక చిరుద్యోగుల అవస్థలు
- మల్టీపర్పస్ వర్కర్ల బతుకు ఆగమాగం
- తక్షణమే ఇవ్వాలని వర్కర్ల వేడుకోలు

గ్రామాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచే మల్టీ పర్పస్ వర్కర్లకు గత మూడు నెలలుగా వేతనాలు రాక నానా అవస్థలు పడుతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వీరికి కని వీని ఎరుగని రీతిలో వేతనాలు పెంచి హోదా కల్పించగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వారిని పట్టించుకున్న పాపాన పోలేదు. రెక్కాడితే గాని డొక్కా డని వేతన జీవులు తమ బతుకుదెరువు ప్రశ్నార్థకంగా మారిందని వాపోతున్నారు. జీతా లపై ఆధారపడి కేసముద్రం, ఇనుగుర్తి మండల వ్యా ప్తంగా సుమారు 220 మంది పనిచేస్తున్నారు. వారికి వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం స్పందించి వేతనాలు విడుదల చేసి ఆదుకోవాలని వేడుకుంటున్నారు. రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, 420 హామీలతో పాటు పంచాయతీల్లో పనిచేసే మల్టీ పర్పస్ వర్కర్లకు కూడా న్యాయం చేస్తామని హామీ ఇచ్చినా నేటికీ ఎలాంటి అతిగతి లేదు. కేసీఆర్ హయాంలో స్టేట్ ఫైనాన్స్ నిధుల వల్ల నెలనెలా వేతనాలకు ఇబ్బంది లేకపోగా గత రెండేళ్లుగా రేవంత్ సర్కార్ పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడంతో అభివృద్ధితో పాటు మెయింటనెన్స్ కూడా చేయలేని దుస్థితికి చేరుకున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతీ నెలా క్రమం తప్పకుండా 10వ తేదీలోపే వేతనాలు అందేవి. కానీ గత మూడు మాసాల నుంచి వీరి వేతనాలకు బ్రేక్ పడింది. దీంతో ఇంటి అద్దెలతో పాటు ఇతర కుటుంబ అవసరాలకు ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు.

— కేసముద్రం, ప్రభాత గమనం

ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక




## మల్టీపర్పస్ వర్కర్ల

# వేతన వెతలు..!

- డిసెంబర్ నుంచి నిలిచిన శాలరీలు
- జీతాలు అందక చిరుద్యోగుల అవస్థలు
- మల్టీపర్పస్ వర్కర్ల బతుకు ఆగమాగం
- తక్షణమే ఇవ్వాలని వర్కర్ల వేడుకోలు
- ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిక

**కేసముద్రం మార్చి 10(ప్రభాత గమనం):**

గ్రామాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచే మల్టీ పర్పస్ వర్కర్లకు గత మూడు నెలలుగా వేతనాలు రాక నానా అవస్థలు పడుతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వీరికి కని వీని ఎరుగని రీతిలో వేతనాలు పెంచి హోదా కల్పించగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వారిని పట్టించుకున్న పాపాన పోలేదు. రెక్కాడితే గాని డొక్కా డని వేతన జీవులు తమ బతుకుదెరువు ప్రశ్నార్ధకంగా మారిందని వాపోతున్నారు. జీతాలపై ఆధారపడి కేసముద్రం, ఇనుగుర్తి మండల వ్యాప్తంగా సుమారు 220 మంది పనిచేస్తున్నారు. వారికి వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బడ్జెట్ కేటాయింపు లేకనే వేతనాలు నిలిచిపోయినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం స్పందించి వేతనాలు విడుదల చేసి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

### ఉమ్మడి రాష్ట్రంలో అధ్వాన్నంగా..

ఉమ్మడి రాష్ట్రంలో గ్రామాల పరిస్థితి అధ్వానంగా ఉండేది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ సాగు, తాగునీటితో పాటు పచ్చదనం పెంచి రోడ్లు మురికి కాలువల నిర్మాణం చేశారు. అలాగే చెత్త సేకరణ,సెగ్రిగేషన్ షెడ్ల ద్వారా తడి చెత్తతో ఎరువులు తయారు చేసి గ్రామాలకు ఆదాయ మార్గాలు పెంచారు. ఇవన్నీ చేయడంతో పాటు పంచాయతీలకు ట్రాక్టర్ ట్యాంకర్ ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నెల నెల కోట్లాది రూపాయలు ఇచ్చి గ్రామాలకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారు. వీటితో పాటు గత ఉమ్మడి రాష్ట్రంలో గ్రామాల్లో ఏ పని చేయాలన్న రెండు మూడు నెలల కోసం లేదా ఏడాది పాటు ఆయా పంచాయతీలను బట్టి శానిటేషన్ వర్కర్లు, ఎలక్ట్రిషన్, పంపు ఆపరేటర్లను రూ. 1000 నుంచి రూ. 3000 వరకు వేతనాలు ఇచ్చి నియమించుకునేవారు. నాడు మండలం మొత్తం కలిపి ఉమ్మడి మండలంలో 100 మించి లేకపోగా తెలంగాణ ఆవిర్భావానంతరం తాత్కాలిక పద్ధతిన కార్మికులను తీసుకోవడం నిలిపివేసింది. ఆయా పంచాయతీల్లో పర్మినెంట్ గా ఉండేలా మల్టీపర్పస్ వర్కర్ల పేరిట పర్మినెంట్ రిక్రూమెంట్ చేశారు. పంచాయతీల జనాభా ప్రకారం నాలుగు నుంచి 8 మంది వరకు నియమించగా కేసముద్రం, ఇనుగుర్తి మండలాలలో సుమారు 120 మందిని నియమించారు.నాటి కెసిఆర్ ప్రభుత్వం వారికి తొలుతా నెల రూ. 8500 లు ఇవ్వగా తదనంతరం రూ. 9,500 కు పెంచి నెలనెల వేతనాలను ఇచ్చేది.

### కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇబ్బందులు...

రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, 420 హామీలతో పాటు పంచాయతీల్లో పనిచేసే మల్టీ పర్పస్ వర్కర్లకు కూడా న్యాయం చేస్తామని హామీ ఇచ్చినా నేటికీ ఎలాంటి అతీగతీ లేదు. కేసీఆర్ హయాంలో స్టేట్ ఫైనాన్స్ నిధుల వల్ల నెలనెలా వేతనాలకు ఇబ్బంది లేకపోగా గత రెండేళ్లుగా రేవంత్ సర్కార్ పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడంతో అభివృద్ధితో పాటు మెయింటనెన్స్ కూడా చేయలేని దుస్థితికి చేరుకున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతీ నెలా క్రమం తప్పకుండా 10వ తేదీలోపే వేతనాలు అందేవి. కానీ గత మూడు మాసాల నుంచి వీరి వేతనాలకు బ్రేక్ పడింది. దీంతో ఇంటి అద్దెలతో పాటు ఇతర కుటుంబ అవసరాలకు ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. రాష్ట్ర శాఖలో బడ్జెట్ లేకపోవడం వల్లనే వేతనాలు పెండింగ్‌లో ఉంటున్నాయని పేర్కొంటున్నారు. అప్పు చేసి అవసరాలు తీర్చుకుంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బకాయి వేతనాలను విడుదల చేయాలని కోరుతున్నారు.

### పూటగడవడం కష్టంగా ఉంది

**కందిపాటి నాగరాజు**
**(తెలంగాణ జాక్ సహాయ కార్యదర్శి)**



జీతాలు లేక పూటగడవడం లేదు. గతంలో గ్రామ పంచాయతీలకు ఎవరి విధులు, బాధ్యతలు వారికే ఉండేవి. ప్రభుత్వం 51 జీవోను తీసుకుని వచ్చి అందరిని ఒకే పని చేయమని చెప్పింది.గతంలో రాష్ట్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నుండి వేతనాలు తీసుకోవాలని జీవోను కూడా విడుదల చేసింది. నిధులు విడుదల అయిన మాకు జీతాలు ఇవ్వడం లేదు. ఇప్పటైనా ప్రభుత్వం స్పందించి వేతనాలు వెంటనే ఇవ్వాలి...

### వేతనాలు విడుదల చేయాలి

**బోళ్ల రాములు**
**(మల్టీపర్పస్ వర్కర్)**



మేం చిరుద్యోగులం. నెల వేతనం వస్తేనే పూట గడుస్తది. మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో నానా అవస్థలు పడుతున్నాం. దొరికిన కాడల్లా అప్పు చేసి పూట గడుపుతున్నాం. ప్రభుత్వం స్పందించి మాకు రావాల్సిన మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలి. ప్రభుత్వం వేతనాలు విడుదల చేయకపోతే పూటగడవం కూడా ఇబ్బందిగా మారుతుంది.

# నేడే స్పీకర్ తీర్పు

## దానం, కడియంల భవితవ్యంపై వీడనున్న ఉత్కంఠ!

**ప్రభాత గమనం, హైదరాబాద్ :**

బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఎమ్మెల్యేల రాజకీయ భవిష్యత్తు నేడు క్లైమాక్స్‌కు చేరింది. సుప్రీంకోర్టు డెడ్‌లైన్ ముగుస్తున్న తరుణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ వెలువరించబోయే నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనానికి దారితీయనుంది. ఫిరాయింపు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిల అనర్హత పిటిషన్లపై ఉదయం 10 గంటలకు స్పీకర్ తుది తీర్పు వెలువరించనున్నారు. ఈ నెల 12న సుప్రీంకోర్టులో ఈ కేసు వాదనలు



జరగనున్న నేపథ్యంలో, అంతకంటే ముందే నిర్ణయం తీసుకోవాలన్న సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు అసెంబ్లీ వర్గాలు ఇప్పటికే ఎమ్మెల్యేలకు సమాచారం అందించాయి. దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆధారాలను బీఆర్ఎస్ బలంగా చూపిస్తుండగా, కడియం శ్రీహరి చేరికపై కూడా పిటిషన్లు దాఖలయ్యాయి. ఇరుపక్షాల వాదనలు విన్న స్పీకర్ తన నిర్ణయాన్ని రిజర్వ్ చేయగా, నేడు వెలువడబోయే తీర్పు ఆ ఇద్దరినీ అనర్హులుగా ప్రకటిస్తుందా లేక మరికొంత కాలం ఈ ఉత్కంఠను కొనసాగిస్తుందా?

# నేడు కొత్త గవర్నర్ ప్రమాణ స్వీకారం

## హాజరు కానున్న హైకోర్టు సీజే, సీఎం, మంత్రులు

**ప్రభాత గమనం, హైదరాబాద్ :**



తెలంగాణ కొత్త గవర్నర్‌గా నియమితులైన శివ ప్రతాప్ శుక్లాకు మంగళవారం శంషాబాద్ విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వెళ్లి ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. యూపీకి చెందిన శివ ప్రతాప్ శుక్లా బుధవారం తెలంగాణ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రాజ్ భవన్‌లో జరగనున్న ఈ వేడుకలో హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ఆయనతో ప్రమాణం చేయిస్తారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు హాజరుకానున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన జిష్ణుదేవ్ వర్మ మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీఅయ్యారు.

# యువత మేలుకో.. డ్రగ్స్ మానుకో

## : డీసీపీ రాజమహేంద్ర నాయక్



స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 10 (ప్రభాత గమనం): డ్రగ్స్ అనే సామాజిక వ్యాధిని నిర్మూలించాలంటే ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసు శాఖ కలిసి పనిచేయాలని జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. మంగళవారం స్టేషన్ ఘన్‌పూర్‌లో "యువత మేలుకో... డ్రగ్స్ మానుకో" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లలపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. డ్రగ్స్‌తో పాటు సెల్‌ఫోన్‌లకు కూడా బానిసలు కాకూడదన్నారు. సైబర్ క్రైమ్‌లపై ఫిర్యాదులకు 1930, డ్రగ్స్ సమాచారానికి 1908 నంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. పాఠశాలల సమీపంలో సిగరెట్ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వినయ్ కుమార్, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రానైట్ క్వారీ పనులకు అడ్డంకులు

## కలెక్టర్ కు నిర్వాహకుల వినతి

రఘునాథపల్లి, మార్చి 10 (ప్రభాత గమనం): రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామ పరిధిలోని ఈరన్న గుట్ట వద్ద గ్రానైట్ క్వారీ పనులకు కొందరు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపిస్తూ క్వారీ యాజమాని బొల్లపల్లి కృష్ణ జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వినతి పత్రం అందజేశారు. సర్వే నంబర్ 48లోని ప్రభుత్వ భూమిలో గ్రానైట్ క్వారీ నిర్వహణకు 2015లో మైన్స్ అండ్ జియాలజీ శాఖ నుంచి 20 సంవత్సరాల అనుమతి పొందినట్లు తెలిపారు. ప్రభుత్వానికి సుమారు రూ.60 లక్షల రాయల్టీ చెల్లించినప్పటికీ కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ పనులను అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకుని క్వారీ పనులు సజావుగా కొనసాగేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు.

# క్రమశిక్షణతోనే లక్ష్యాన్ని సాధించాలి

## : సామాజిక వేత్త చిర్ర యాకాంతం గౌడ్

కేసముద్రం, మార్చి 10 (ప్రభాత గమనం): కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరంలో మంగళవారం రెండో రోజు కార్యక్రమానికి సామాజికవేత్త, విద్యావేత్త చిర్ర యాకాంతం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటూ తమ లక్ష్యాలను సాధించాలని, తల్లిదండ్రులను గౌరవించి గురువులను ఆదరించాలని సూచించారు. చదువుతో పాటు సమాజంలోని సమస్యలను తెలుసుకొని సన్మార్గంలో ముందుకు సాగాలని చెప్పారు. శిబిరంలో భాగంగా విద్యార్థులు గ్రామంలోని ప్రకృతి వనాన్ని సందర్శించి పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమెకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మైసయ్య, ప్రవీణ్, రమాదేవి, రాజు, యాదగిరి, రవి , సలీం, మంజుల, నాన్ టీచింగ్ వాళ్లు, గ్రామ వార్డు సభ్యులు, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.




# శాంతి యూత్ 'ఆత్మీయ సమ్మేళనం'

కేసముద్రం, మార్చి 10 (ప్రభాత గమనం): మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శాంతి యూత్ ఆధ్వర్యంలో పూర్వ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం శాంతి యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కంది వెంకన్న, ఉపాధ్యక్షుడిగా మంద సాయి బాబా, ప్రధాన కార్యదర్శిగా మెట్టు రవీందర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా ఎసల్ల వెంకన్న, కోశాధికారిగా ఎసల్ల అప్పయ్యను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధ్యక్షుడు కంది వెంకన్న శాంతి యూత్ అసోసియేషన్ గత 39 ఏళ్లుగా క్రీడా, సాంస్కృతిక రంగాల్లో గ్రామానికి మంచి గుర్తింపు తీసుకువచ్చిందన్నారు. అనంతరం సభ్యులు డాక్టర్ పిల్లి శ్రీనివాస్‌ను సత్కరించారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.





# సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

కేసముద్రం, మార్చి 10 (ప్రభాత గమనం): కేసముద్రం మండల కేంద్రంలోని చైతన్య నగర్ కాలనీలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వడ్డూరి వెంకన్న, పందుల సాగర్, వల్లందాస్ కట్టయ్య, మహిళా నాయకులు రమాదేవి, శైలజ, కమలమ్మ, అనసూర్య, సుకన్య పాల్గొన్నారు.

# బీర్ సీసాతో దాడి..

## నిందితుడిపై కేసు నమోదు

గీసుగొండ, మార్చి 10 (ప్రభాత గమనం): వరంగల్ జిల్లా గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో యువకులపై బీర్ సీసాతో దాడి చేసిన ఘటనలో నిందితుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ డి. విశ్వేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం, మార్చి 8 రాత్రి కొమ్మాల గుడి వద్ద తోగరు సాయి, తోగరు పవన్‌పై లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాముసూరి దీక్షిత్ కుమార్ బీర్ సీసా పగుల గొట్టి దాడి చేశాడు. ఈ ఘటనలో తోగరు సాయికి పెదవికి, పవన్‌కు భుజంపై గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రజా ప్రతినిధుల శిక్షణ విజయవంతం చేయాలి

## : సీఎస్ రామకృష్ణారావు

మహబూబాబాద్, మార్చి 10 (ప్రభాత గమనం): ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులకు నిర్వహించనున్న శిక్షణను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల కార్యాచరణను గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్యం, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, సంక్షేమం, వ్యవసాయం, విద్య, మహిళలు, యువత, పర్యావరణం వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ చేపడతామని చెప్పారు. ఈ నెల 12న జిల్లా కేంద్రాల్లో సర్పంచులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లకు శిక్షణ నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, 99 రోజుల ప్రణాళిక అమలులో వారి బాధ్యతలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, డిఆర్డిఓ మధుసూదన రాజు, డిపిఓ హరిప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.




# బిచ్చనాయక్ తండా కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

## : అదనపు కలెక్టర్ కు సర్పంచ్ ఫిర్యాదు

మహబూబాబాద్, మార్చి 10 (ప్రభాత గమనం): కేసముద్రం మండలం బిచ్చనాయక్ తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇస్సంపల్లి నాగార్జునపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ వాంకుడోత్ రవి నాయక్ మంగళవారం మహబూబాబాద్ అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పంచాయతీ నిధులు రూ.8.70 లక్షలు ఖర్చు చేసినట్లు తప్పుడు లెక్కలు చూపుతున్నారని, ఇంటి పన్నులు వసూలు చేసి వ్యక్తిగతంగా వినియోగించుకున్నారని ఆరోపించారు. అభివృద్ధి పనులకు జీపీ తీర్మానాలు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై దర్యాప్తు చేపట్టి చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.

ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

# వెలుగుమట్ల బాధితులకు న్యాయం

- మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో కార్యాచరణ
- సీఎంను కలిసి పరిస్థితిని వివరించిన మంత్రి



ఖమ్మం, మార్చి 10 (ప్రభాత గమనం): ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇళ్లు కోల్పోయిన భూదాన్ బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్యలు వేగవంతం చేశారు. బాధితులకు సొంత ఇళ్లు నిర్మించి ఇవ్వడం వరకు వెనక్కి తగ్గబోనని స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. ఈ సమస్యపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీఎం రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా భేటీ అయి పరిస్థితిని వివరించారు. బాధితులకు అదే ప్రాంతంలో పక్కా ఇళ్లు నిర్మించేందుకు ప్రత్యేక అనుమతులు ఇవ్వాలని కోరగా సీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. మంత్రి ఆదేశాల మేరకు అధికారులు ప్రాంతంలో పర్యటిస్తూ భూదాన్ భూముల్లో నివసిస్తూ ఇళ్లు కోల్పోయిన కుటుంబాల వివరాలను సేకరిస్తున్నారు. అర్హులైన ప్రతి కుటుంబాన్ని గుర్తించి వారికి న్యాయం చేసేలా చర్యలు చేపడుతున్నారు. ఇల్లు కూలిన అదే ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది. అదేవిధంగా వెలుగుమట్లను మోడల్ కాలనీగా అభివృద్ధి చేసి రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు, మురుగు కాలువలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కుందుర్పి, మార్చి 10 (ప్రభాత గమనం): జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో 2026–27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం నోటిఫికేషన్ జారీ చేసినట్లు కుందుర్పి మండల కేజీబీవీ ప్రిన్సిపాల్ నిర్మల తెలిపారు. ఈ నెల 12 నుంచి ఏప్రిల్ 1 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరంలో 40 సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అలాగే 7, 8, 9, 10 తరగతులు, ఇంటర్ రెండో సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లను కూడా భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులు కేవలం ఆన్‌లైన్ ద్వారానే స్వీకరిస్తామని, ఎంపికైన విద్యార్థుల జాబితాను ఏప్రిల్ 13న విడుదల చేసి 13 నుంచి 17 వరకు ధృవపత్రాల పరిశీలన నిర్వహిస్తామని తెలిపారు.




## మహిళల పక్షపాతి సీఎం చంద్రబాబు: మంత్రి సవిత

గోరంట్ల, మార్చి 10 (ప్రభాత గమనం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గోరంట్ల మండలంలోని ఇండియన్ డిజైన్ గార్మెంట్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి సవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల సాధికారతకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దీపం, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక భారం తగ్గించామని తెలిపారు. అనంతరం గార్మెంట్స్‌లో పనిచేస్తున్న 1600 మంది మహిళలకు గిఫ్ట్ బాక్స్‌లను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## బెరువాడలో ఏఎల్‌ఎంఎస్సీ సమావేశం

కేసముద్రం మార్చి 10(ప్రభాత గమనం): మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం బెరువాడ గ్రామంలో మంగళవారం నాడు ఏఎల్‌ఎంఎస్సీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.సమావేశంలో గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల పనితీరు, పిల్లల పోషణ, మహిళలు మరియు బాలల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. అలాగే ప్రభుత్వ పథకాలను గ్రామస్థులకు సక్రమంగా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అంగన్వాడీ సూపర్వైజర్ ఆర్. విజయ, పంచాయతీ సెక్రటరీ రఘువీర్, అంగన్వాడీ టీచర్లు బండారి అశోక, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.






## ఎస్సై అకౌంట్ కు రూ.20 వేలు ఫోన్ పే

- ఇసుక ర్యాంప్ యజమాని మొబైల్ నుంచి బదిలీ?
- సామాజిక మాధ్యమాల్లో స్క్రీన్ షాట్ వైరల్
- డబ్బు ఎలా వచ్చిందో తెలియదని ఎస్సై వివరణ

మహబూబాబాద్ (ప్రభాత గమనం): చిన్నగూడూరు పోలీస్ స్టేషన్ ఎస్సై మొబైల్‌కు ఇసుక ర్యాంపు యజమాని రూ.20 వేలును యూపీఐ ద్వారా పంపిన ఘటన కలకలం రేపుతోంది. దుమ్మాతండా ఇసుక ర్యాంపు యజమాని అంగోత్ బాలకృష్ణ తన ర్యాంపు నుంచి ఇసుక రవాణా సాఫీగా సాగేందుకు ఎస్సై ప్రవీణ్ కుమార్‌కు ఫోన్‌పే ద్వారా నగదు పంపినట్లు సోషల్ మీడియాలో స్క్రీన్‌షాట్లు వైరల్ అయ్యాయి. డబ్బులు ఇస్తేనే రవాణా సాగుతుందని ఎస్సై ఒత్తిడి తెచ్చినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. అయితే ఈ వ్యవహారంపై ఎస్సై ప్రవీణ్ కుమార్ స్పందిస్తూ తన వ్యక్తిగత నంబర్‌కు గుర్తు తెలియని వ్యక్తి నుంచి డబ్బులు వచ్చినమాట నిజమేనని, వెంటనే వాటిని తిరిగి పంపించానని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. ఈ ఘటన ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

## అందరికి ఆరోగ్య రక్ష..



కేసముద్రం మార్చి 10(ప్రభాత గమనం): ప్రజా పాలన ప్రగతి ప్రాణాళికలో భాగంగా మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ ఆదేశానుసారం మెటర్నరీ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం శిబిరాన్ని ప్రారంభించారు.ఈ స్పెషాలిటీ వైద్య శిబిరంలో స్త్రీ వైద్య నిపుణులు, ఆర్థో,పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్, డెంటల్ డాక్టర్, ఆప్తమాలోజి, సంబంధించిన స్పెషాలిటీ డాక్టర్ లు పాల్గొని ప్రజలకు సేవలందించారు. ఇలాంటి సేవలన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నంబి కిషోర్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ ప్రణీత గైనకాలజిస్ట్, డాక్టర్ వైష్ణవి, పిల్లల వైద్య నిపుణురాలు, డాక్టర్ శ్రీవల్లి ఆప్తమాలోజి, డాక్టర్ కుంకుమేశ్వర్, ఆర్థోపెడిక్స్, డెంటిస్ట్ డాక్టర్ మిరాజ్, డాక్టర్ శ్రీరామ్ జనరల్ మెడిసిన్, కె.వి.రాజు, పురుషోత్తం, హెల్త్ ఎడ్యుకేటర్, హెచ్ ఇ వో లౌకియా, ల్యాబ్ టెక్నీషియన్స్ అక్బర్, లావణ్య, హెల్త్ సూపర్వైజర్స్, చారి, మాధవి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

Published and Owned by Pitta Sreekanth at .H NO 1-7-883/6/101 VIVEKANANDA COLONY HUNTER ROAD HANUMAKONDA, WARANGAL URBAN, TELANGANA, 506001 Editor. P. Ravichandra